# జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఆసుపత్రి లో ఆదివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఆసుపత్రి లో ఆదివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ లతో కలసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పూజలు చేసి కోలాటం ఆడుతున్న దృశ్యం

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం- కంది శ్రీనివాస రెడ్డి

డాల్డా కంపెనీ కాలనీలో భారీ చేరికలు
కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరిన కాలనీ వాసులు
కండు వాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి
మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ గరీబోళ్ల పార్టీ అని ఎప్పుడు కూడా పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గారు అన్నారు. ఆదివారం పట్టణంలోని 44వ వార్డు లోని డాల్డాకంపెనీ కాలనీ లో రఫీక్ , సలీం గార్ల ఆధ్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.కాంగ్రెస్ శ్రేణులు కాలనీ వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మన రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తూ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ పేదల సొంతింటి కల తీరిస్తే ఎమ్మెల్యే పాయల్ శంకర్ అవి బీజేపీ ఇస్తున్నట్టుగా చెప్పకుంటున్నాడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే పేదల గురించి ఆలోచించి పని చేస్తుందన్నారు. పేదలకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా సన్న బియ్యం ఇస్తుందన్నారు. కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరను వెయ్యికి పైగా పెంచితే మన ప్రభుత్వం సబ్సిడి భరించి పేదలకు ఐదు వందలకే అందిస్తుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ , కొత్త రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. తన గరీబోళ్ల పక్షమని పేదలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి సిద్దంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీని,తనను నమ్మి చేరుతున్న వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.అందరికి అండగా ఉంటానని ఎళ్లవేలలా అందుబాటులో ఉంటానని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించుకోవాలని అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్ట సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,ఇమ్రాన్ , ఖిజర్ పాషా, గిమ్మ సంతోష్ రావు, కోలా నరసింహులు, లోక ప్రవీణ్ రెడ్డి, ప్రశాంత్, పోతారెడ్డి, ఎంఎ షకీల్, రఫీక్ ,ఖలీం, నరేష్, శరత్,కొండూరి రవి, మానే శంకర్, ఇర్ఫాన్, ఖమర్ బేగం తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాలలో భగత్ సింగ్ 118 జయంతి కార్యక్రమం



నివాళులు అర్పిస్తున్న నాయకులు

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 28 భగత్ సింగ్ పట్టణంలోని 36వ వార్డులో భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, భగత్ సింగ్ ఆశయాలు, ఆలోచనలు,వారిలో భగత్ సింగ్ ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన సభ్యులు, నాయకులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ పైపు పగిలి తాగునీరు వృథాగా పోతున్న పట్టించుకొని అధికారులు..



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 28 కోరుట్ల రూరల్ కల్లూరు గ్రామ పంచాయతీ ఎదుట ఇంకుడు గుంతల కోసం జేసీబీతో తవ్వకాలు జరపడంతో మిషన్ భగీరథ పైపు పగిలి తాగునీరు వృథాగా పోతోంది. పది రోజులు గడిచినా అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురదగా మారిన రహదారి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తోందని, అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్రా బి గ్రామస్తులు

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం దిశగా అడుగులు
గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : ఇచ్చొడ మండలంలోని ముఖ్రా బి గ్రామ పంచాయతీ పరిధిలోని రఘు గూడ, మంకు గూడ గ్రామానికి చెందిన సోంరావ్, పరమేష్, శేఖర్, భీంరావ్, సురేష్, రవి, గంగారాం, జంగు బాపు పాటు పలువురు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని వారి వెంటే నడవాలని నిర్ణయించుకున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గులాబీ జెండా విషయం దిశగా అడుగులు వేస్తున్నామని కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత ప్రజలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, శేఖర్ తదితరులు ఉన్నారు

# దుర్గామాత హారతిలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : ఇచ్చొడ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో గల దుర్గామాత మండపంలో నిర్వహించిన హారతికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప సభ్యులు ఎమ్మెల్యే సన్మానించారు. వీరి వెంట మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ముండే పాండురంగ్, కైలాష్, చందు, నర్వడే రమేష్, రాథోడ్ సురేందర్ తదితరులు ఉన్నారు

# భూమయ్య చిరునవ్వు పలకరింపు పనులను మైమరిపింపజేస్తాయి : ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పదవీ విరమణ చేస్తున్న ఎంపీడీవో భూమయ్య ఎక్కడ ఎప్పుడు కలిసినా చిరునవ్వుతో పలకరిస్తే మనం ఆయన వద్దకు వెళ్లిన పనులను సైతం మరిచిపోయే విధంగా చేసేవని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ సమయంలో బదిలీలు, అనంతరం పదవీ విరమణ సహజమని పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మావల మండలం ఎంపీడీవో ఆకుల భూమయ్య పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పదవి విరమణ పొందుతున్న భూమయ్యను శాలువా పూల బొకేతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూమయ్యకు తనకు గత 30 ఏళ్ల నుండి అనుబంధం ఉందని, ఆయన ఎక్కడ ఏ హోదాలో ఉన్న నిబద్ధతతో పని చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం భూమయ్యను చూస్తే పదవీ విరమణ పొందే అధికారిగా లేరని మరో కొన్ని సంవత్సరాలు సైతం పని చేసే విదంగా ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలు లేని దేశంగా మారే దిశగా భారతదేశం, రికార్డు స్థాయిలో 69% కేసులు తగ్గాయి

అమృత తెలంగాణ భారతదేశంలో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయి, ఆడపిల్లల వివాహాలు 69% మరియు అబ్బాయిల వివాహాలు 72% తగ్గాయని ఒక కొత్త నివేదిక తెలిపింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (JRC) విడుదల చేసిన "టిప్పింగ్ పాయింట్ టు జీరో: ఎవిడెన్స్ టువార్డ్స్ ఎ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా" అనే నివేదిక, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బలమైన నిరోధకాలుగా అరెస్టులు మరియు FIRలను హైలైట్ చేస్తుంది. బాలికల బాల్య వివాహాలలో అస్సాం 84% తగ్గుదలతో ముందంజలో ఉంది, తరువాత మహారాష్ట్ర మరియు బీహార్ (70% ఒక్కొక్కటి), రాజస్థాన్ (66%) మరియు కర్ణాటక (55%) ఉన్నాయి. తెలంగాణలో నిర్మల్ జిల్లాలోని JRC భాగస్వాములలో ఒకరైన విజన్ సంస్థ, జిల్లా పరిపాలన, గ్రామ పెద్దలు మరియు పిల్లల రక్షణ కోసం కమ్యూనిటీ కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తుంది. గత రెండు సంవత్సరాలలో విజన్ సంస్థ 1350 మంది తల్లిదండ్రులును కలిసి వారివద్ద నుండి బాల్య వివాహా నిరోధ హామీ పత్రాలను తీసుకుంది.

ఈ నివేదికను JRC పార్టనర్ ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ చొరవతో కూడిన సెంటర్ ఫర్ లీగల్ యాక్షన్ అండ్ బిహేవియర్ చేంజ్ ఫర్ చిల్డ్రన్ (C-LAB) తయారు చేసింది. 250 కంటే ఎక్కువ NGO లతో అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటైన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో పిల్లల రక్షణ కోసం పనిచేస్తోంది.

"బాల్య వివాహాలను అంతం చేయడానికి అధికారులు మరియు సంఘాలతో చేయి చేయి కలిపి పనిచేస్తూ, మా జిల్లాల్లో మేము ముందు వరుసలో ఉన్నాము. మేము తీసుకునే ప్రతి చర్య ప్రతి బిడ్డ చదువుకోవడానికి మరియు ఆమె కోరుకునే వయోజనుడిగా ఎదగడానికి అవకాశాలను పొందే భవిష్యత్తుకు మమ్మల్ని దగ్గర చేస్తుంది. 2030 నాటికి పిల్లలపై ఈ నేరాన్ని అంతం చేయడంలో విద్య, అవగాహన మరియు చట్టపరమైన జోక్యం అనే సాధనాలు కీలకమైనవని ఈ నివేదిక రుజువు చేస్తుంది, అని విజన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శరత్ కుమార్ అన్నారు.

99 శాతం మంది ప్రతివాదులు భారత ప్రభుత్వం యొక్క బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారాన్ని ప్రధానంగా NGO ప్రచారాలు, పాఠశాలలు మరియు పంచాయతీల ద్వారా చూశారని లేదా విన్నారని కూడా పేర్కొంది. 2024లో కేంద్రం ప్రారంభించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారం గురించి అవగాహన కల్పించడంలో NGOలు ప్రధాన చోదక సంస్థలు అని నివేదిక హైలైట్ చేస్తుంది.

విద్య పరంగా, సర్వే చేయబడిన 31 శాతం గ్రామాల్లో, 6-18 సంవత్సరాల వయస్సు గల అందరు బాలికలు పాఠశాలకు హాజరవుతున్నారని నివేదిక కనుగొంది, అయితే బీహార్‌లో 9 శాతం మరియు మహారాష్ట్రలో 51 శాతం భారీ అసమానతలు కనిపించాయి. బాలికల విద్యలో పేదరికం (88%), మౌలిక సదుపాయాల కొరత (47%), భద్రత (42%) మరియు రవాణా లేకపోవడం (24%) అడ్డంకులుగా పేర్కొనబడ్డాయి. బాల్య వివాహాలకు దారితీసిన కారణాలు పేదరికం (91%), మైనర్ బాలికలకు భద్రత కల్పించడం (44%), మరియు మరికొందరు సంప్రదాయాలు మరియు నిబంధనలను బాల్య వివాహాల ప్రాబల్యానికి దారితీసే అంశంగా పేర్కొన్నారు.

ఈ నేరాన్ని అంతం చేయడానికి భారతదేశం అనుసరిస్తున్న నమూనాపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ జాతీయ కన్వీనర్ రవికాంత్ మాట్లాడుతూ, "ఈ నివేదికలోని ఫలితాలు మనలో ప్రతి ఒక్కరికీ అనూహ్యంగా ప్రోత్సాహకరంగా ఉన్నాయి. వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రజలలో చట్ట భయాన్ని సృష్టించడానికి మా నివారణ, రక్షణ మరియు ప్రాసిక్యూషన్ నమూనా దేశవ్యాప్తంగా ఫలితాలను పొందుతోందని పరిశోధనలు చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు, పరిపాలనలు, పోలీసులు, సమాజ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలతో ఈ సమన్వయ ప్రయత్నాలను కొనసాగిస్తే, భారతదేశం 2030 నాటికి బాల్య వివాహ రహితంగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాము."

భారతదేశంలోని విభిన్న సామాజిక మరియు సాంస్కృతిక సందర్భాలను సూచించడానికి జోన్ వారీగా ఎంపిక చేయబడిన ఐదు రాష్ట్రాల నుండి 757 గ్రామాల నుండి వచ్చిన ఫీల్డ్ డేటా ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది మరియు మల్టీస్టేజ్ స్ట్రాటిఫైడ్ రాండమ్ శాంప్లింగ్‌ను స్వీకరించింది. గ్రామ స్థాయి డేటాను సేకరించడానికి ASHA, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సహాయక నర్సులు, పంచాయతీ రాజ్ సంస్థ (PRI) సభ్యులు మొదలైన ఫ్రంట్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లను సంప్రదించారు.

2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించడానికి బాల్య వివాహ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం, మెరుగైన రిపోర్టింగ్ విధానాలు, తప్పనిసరి వివాహ నమోదు మరియు బల్ వివాహ ముక్త్ భారత్ పోర్టల్ గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించడం ఈ నివేదికలోని ముఖ్య సిఫార్సులలో ఉన్నాయి. బాల్య వివాహ రహిత భారతదేశం కోసం సమీకరించడానికి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జాతీయ దినోత్సవాన్ని నియమించాలని కూడా నివేదిక సిఫార్సు చేసింది.

# శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి..

కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: శ్రామిక మహిళలు తమ హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్ వి రమా పిలుపునిచ్చారు. ఆదివారం శ్రామిక మహిళ నల్లగొండ జిల్లా సదస్సు మండల కేంద్రంలోనీ వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో లకపాక భూలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. సమాజంలో సంపద సృష్టిలో శ్రామిక మహిళలు గణనీయమైన పాత్ర నిర్వహిస్తున్నారని, వీరిని సమాజం ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడా మహిళల శ్రమను గుర్తించడంలో, సరైన వేతనాలు ఇవ్వడంలో, సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు.. పని ప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు వేయాలనున్న నిబంధనలు ప్రభుత్వం అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న వందేళ్ల నాటి కార్మిక చట్టాలను రద్దుచేసిందని వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తేవడంతో కార్మిక హక్కులు కాల రాస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5,6 తేదీల్లో కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ లో జరగనున్న శ్రామిక మహిళ రాష్ట్ర కన్వెన్షన్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, శ్రామిక మహిళా కన్వీనర్ ఎం ప్రమీల, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, సుధీర్, రవీందర్, సత్యనారాయణ, లకపాక రాజు, వెంకటమ్మ , జానకి, సునీత,బొందు పార్వతి, ఉన్నారు.

# చెట్ల కొమ్మలను తొలగించిన ఆర్టీసీ డ్రైవర్



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి సెప్టెంబర్ 28 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం గొల్లమాడ గ్రామ సమీపంలో రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలను నిర్మల్ ఆర్టీసీ డిపోకు చెందిన ఇప్పకొండయ్య చెట్ల కొమ్మలను తొలగించి సేవ దృక్పథానన్ని చాటుకున్నారు. బస్సును ఆపి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించినందుకు గ్రామస్తులు అభినందించారు. గత రెండు సంవత్సరాల నుంచి నిర్మల్ నుండి గొల్లమాడకు డ్యూటీ నిర్వహిస్తున్నారు. ఇప్ప కొండయ్య పలువురి మన్ననాలు పొందారు.

# కవి జేపి రావుకు ప్రతిష్టాత్మక సాహితీ కిరీటి పురస్కారం



అవార్డు అందుకుంటున్న దృశ్యం

అమృత్ తెలంగాణ హైదరాబాద్: ప్రతిష్టాత్మకమైన సాహితీ కిరీటి పురస్కారం శ్రీ హంస వాహిని సాహిత్య కళా పీఠం అధ్యక్షులు, ప్రముఖ కవి మరియు రచయిత లిజాధవ్ పుండలీక్ రావు పాటిల్ (జేపి రావు)లికు లభించింది. అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ మరియు జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్ ఆధ్వర్యంలో ఈ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా, హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలో ఆదివారం నిర్వహించిన తెలుగు సాహితీ పట్టాభిషేకం మహోత్సవంలో జేపి రావు పాటిల్‌కు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం సాహిత్యాభిమానులు, కవులు, రచయితలతో సందడిగా జరిగింది. ఈ పురస్కారం అందుకున్న జేపి రావు పాటిల్‌ను జి డి ఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్, డా. దీప జాధవ్, డా. సూర్యకాంత్, ప్రముఖ నిర్మల్ కవులు డా. తుమ్మల దేవ్ రావు, పత్తి శివ ప్రసాద్, పోలీస్ భీమేష్, కడారి దశరథ్, వాడేకర్ లక్ష్మణ్ తదితరులు అభినందించారు. జేపి రావు పాటిల్ తన సాహితీ సౌరభంతో తెలుగు సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్నారు. వారి రచనలు, కవితలు పాఠకులను ఆకట్టుకుంటూ, సాహిత్యంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. ఈ పురస్కారం వారి సాహితీ సేవకు గౌరవంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో సాహితీ ప్రముఖులు, కవులు, రచయితలు పాల్గొని, జేపి రావు సాహిత్య రంగంలో చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ అవార్డు జేపి రావు సాహితీ ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

# మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ : కౌండిన్య గౌడ్ సంఘం లోకేశ్వరం మండల అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఎర్రోల్ల స్వామి గౌడ్(మాజీ ఎంపీటీసీ)ని లిమా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు ఆధ్వర్యంలో దర్మోర గ్రామంలో శాలువాతో ఘనంగా సన్మానిచడం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీ మామిడి నారాయణ రెడ్డి గారు,వీడీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, అనిల్ పటేల్, నాయకులు ప్రకాష్ అజోభ పటేల్, సాయగౌడ్,శ్రీ ప్రవీణ్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం పుణ్య ఫలాన్నిస్తుంది ..

హాలియా : హాలియాలోని దుర్గామాత మండపం వద్ద ఆదివారం ఈ కార్యక్రమానికి అన్నదాతగా విద్యావేత్త సీనియర్ జర్నలిస్ట్ కుక్కడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం, ఆయన కుమారుడు యువ నాయకులు కుక్కడాల సాయి ప్రకాష్ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సాయి ప్రకాష్ మాట్లాడుతూ.. "దేవి దుర్గామాత అనుగ్రహంతోనే అన్నీ సాఫల్యమవుతాయి.

# పంట పొలంలో కరెంటు వైర్ పెట్టి ఒక వ్యక్తి మృతికి కారణమైనటువంటి వ్యక్తుల రిమాండ్

## పంట పొలాలలో కరెంటు వైర్లు పెట్టినట్లయితే ఇక జైలుకే




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : తేదీ 23/09/2025 రోజున సదుమాకే సంతు బాయ్ r/o రోల్ మామడ తన తండ్రి అయినటువంటి మెండడి రంబు అనే వ్యక్తి 20 తారీకున కనిపించకుండా పోయి ప్రమాదవశాత్తు కరెంటు వైర్ తగిలి చనిపోయాడని తెలిసినదిగా ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది. దర్యాప్తులో భాగంగా ఇట్టి కరెంటు వైర్ ను చిక్రామ్ పాండు r/o బాబ్జిపేట్ అను వ్యక్తి పెట్టడం జరిగినది. విచార రణలో భాగంగా చిక్రం పండు అడవిపందులకు రక్షణగా కొరకై అతి ప్రమాదమైన కరెంటు వైర్ ను ఏర్పాటు చేసినాడు. ఇట్టి కరెంటు వైర్ ముట్టినట్లయితే చనిపోతారని తెలిసి కూడా తను కరెంట్ వైర్ ను తన పొలంలో ఏర్పాటు చేసి మండాదేరంబు మృతికి కారమైనడు మరియు అట్టి శవం దొరికినట్లైతే అతనిపై కేసు అవుతుందని అట్టి శవాన్ని మాయం చేయాలని తన బామ్మర్ది అయినటువంటి మండాడి ఈశ్వర్ యొక్క సహాయం తీసుకుని అట్టి శవాన్ని కడం వాగులో వేయడం జరిగింది. పూర్తి విచారణ అనంతరం చిక్రం పాండుఏపాండురంగ్, మండాడి ఈశ్వర్ లను ఈరోజు రిమాండ్ పంపడం జరిగినది. ఎవరైనా రైతులు పంట రక్షణ కొరకై ప్రమాదకరమైనటువంటి కరెంటు వైర్లు పెట్టినట్లయితే వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఇచ్చోడ సీఐ బి రాజు తెలిపినారు

# వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో చలో నవశక్తి దుర్గామాత పాదయాత్రను ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పాదయాత్రకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆదిలాబాద్ పట్టణం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి పాదయాత్రను ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాషాయ జెండాలను చేతపట్టుకుని భక్తులు పాదయాత్రలో పాల్గొనగా.. జై మాతాజీ నినాదాలతో ప్రధాన వీధులు మారుమోగాయి. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు బిజెపి నాయకులు లాలా మన్న రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆత్మీయ సమ్మేళనంలో ఆత్మీయ సత్కారం..

రాజన్న సిరిసిల్ల అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆత్మీయ సత్కారం చేశారు. రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ గద్దర్ వెన్నెలక్కలను తెలంగాణ సాంస్కృతిక సారథి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారులు ఘనంగా సన్మానం చేశారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి, గుగ్గిళ్ళ పరుశరాములు, సాంస్కృతిక సారథి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారు శ్రీరాముల రామచంద్రం మహబూబాబాద్ సాంస్కృతిక సారథి కళాకారుల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ సిద్దిపేట జిల్లా సాంస్కృతిక సారథి నాయకులు పుల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆడెల్లి గంగ నీళ్ల జాతర ముగింపు ఉత్సవాన్ని పర్యవేక్షించి, పోచమ్మ తల్లి ఆభరణాలను సంప్రదాయం ప్రకారం ఎత్తుకున్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల





నిర్మల్ జిల్లా ఆడెల్లి పోచమ్మ దేవస్థానంలో జరిగే గంగ నీళ్ళ జాతర భక్తుల ఉత్సాహం, పోలీసులు ఏర్పాటు చేసిన భద్రతా చర్యల నడుమ ప్రశాంతంగా ముగుస్తున్న తరుణంలో యాకర్పల్లి గ్రామంలో సంప్రదాయం ప్రకారం పోచమ్మ తల్లి ఆభరణాలను ఎత్తుకున్న జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపీఎస్ మహాలయ అమావాస్య తదుపరి వచ్చే శని, ఆదివారాల్లో ఈ జాతరను నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది. ఈ నెల 27న అడెల్లి గ్రామంలోని సేవాదారుల ఇంటి నుంచి అమ్మవారి ఆభరణాలు, వెండి కడవతో గోదావరికి పాదయాత్రగా పయనమవడంతో జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేలాది మంది భక్తులు అమ్మవారి ఆభరణాలను అనుకరిస్తూ అడెల్లి, సారంగాపూర్, యాకర్పల్లి, వంజర్, ప్యారమూర్ మీదుగా దిలావర్పూర్ మండలంలోని కదిలి, మాటేగాం, దిలావర్పూర్, బన్సపెల్లి, కంజర్, సాంగ్వి నుంచి సాయంత్రం గోదావరి తీరానికి చేరుకుంటారు. అక్కడే రాత్రి జాగరణ చేసిన తిరిగి ఆదివారం వేకువజామున ఆభరణాలను పవిత్ర గోదావరిలో నీటితో శుద్ధి చేస్తారు. తిరిగి అవే గ్రామాల మీదుగా రాత్రికి అడెల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక వెండి కడవలో తీసుకొచ్చి గోదావరి నీటిని స్థానిక కోనేటి నీటితో కలిపి అమ్మవారికి జలాభిషేకం చేస్తారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. ప్రతీ ఏటా జరిగే ఈ జాతరకు నిర్మల్ జిల్లా ప్రాంతవాసులే కాకుండా నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్, ఆదిలాబాద్, పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రాంత వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. గంగనీళ్ల జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా, శాంతి భద్రతల రక్షణ కోసం పోలీసులు భారీ బందోబస్తును సైతం ఏర్పాటు చేసారు .. సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామంలో గల శ్రీ మహా పోచమ్మ అమ్మవారి గంగనీళ్ల జాతర వైభవంగా కొనసాగుతోంది. అమ్మవారి ఆభరణాలను యాకర్పల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల దర్శించుకుని, సాంప్రదాయ ప్రకారం స్వయంగా ఎత్తుకునీ 5 అడుగులు వేయడం జరిగింది. అమ్మవారు సారంగాపూర్ గ్రామంలో ఎంటర్ అయ్యే ముందు SP ఆభరణాలు ఎత్తుకోవడం సంప్రదాయం గా వస్తుంది. జాతర సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో వారి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన గంగనీళ్ల జాతర ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు

# శ్రీ సరస్వతి అమ్మవారి మూల నక్షత్ర కార్యక్రమానికి కట్టుదిట్టమైన బందోబస్తు





అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : బాసర గోదావరి నది స్నాన ఘట్టాల పరివాహక ప్రాంతాన్ని వరద ఉధృతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ నిర్మల్ జిల్లా బాసరలో జరిగే శ్రీ శారదీయ శరన్నవరాత్రి మహోత్సవంసందర్భంగా, శ్రీ సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రం అయిన మూల నక్షత్రం రోజున (29 సెప్టెంబర్ సోమవారం)తెల్లవారుజామున జరిగే మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో వస్తారు కనుక విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల పర్యవేక్షించడం జరిగింది

# "భగత్‌సింగ్ వంటి మహానుభావుల త్యాగాలను చిన్న వయస్సులోనే తెలుసుకోవడం చాలా అవసరం - ఆడే గజేందర్"



సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని AISF బోథ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ టాలెంట్ టెస్ట్ - 2025 విజేతలకు బహుమతులు అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 650 మంది విద్యార్థులు డ్రాయింగ్, వ్యాసరచన, గణితం, సామాజిక శాస్త్రం వంటి విభాగాల్లో పాల్గొన్నారు అందులో ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు మెమొంటో లను అందించడం జరిగింది. ఈ రోజు నిర్వహించిన బహుమతుల ప్రదాన కార్యక్రమంలో లిముఖ్య అతిథిగా ఆడే గజేందర్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు ఆడే గజేందర్ చేతుల మీదుగా స్కాలర్షిప్ మరియు బహుమతులు అందించడం జరిగింది. తన ప్రసంగంలో ఆయన, "భగత్‌సింగ్ వంటి మహానుభావుల త్యాగాలను చిన్న వయస్సులోనే తెలుసుకోవడం చాలా అవసరం. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, దేశభక్తిని కూడా నేర్చుకుంటారు" అని అన్నారు. అలాగే విద్యావేత్త రమణ గౌడ్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా %ూ×ూఖీ% నాయకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విజేతలకు స్కాలర్‌షిప్‌లు మరియు మెమెంటోలు ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పోటీల్లో మరింత శ్రద్ధతో పాల్గొంటామని తెలిపారు

# జిఎస్టి తగ్గుదలతో వినయోగదారులపై తగ్గిన భారం ఎమ్మెల్యే పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : స్వదేశీ సంస్కరణల మూలంగా వినియోదారులపై జిఎస్టి తగ్గిందని, దీంతో పేద మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు. ఆదివారం బిర్లా ఓపస్ పెయింట్స్ గ్యాలరీ, శ్రీ దుర్గా ట్రేడర్స్ దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్తక వ్యాపార రంగంలో భారతదేశం వృద్ధిరేటును పెంచుకోవడమే గాక, ఆర్థిక సంస్కరణలు పేద మధ్య తరగతి వినియోగదారులకు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అనేక వస్తువులపై జిఎస్టి భారం తగ్గించడంతో ధరలు కూడా తగ్గుముఖం పట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ అగర్వాల్ మేఘరాజ్, దినేష్ మాటోలియా, గజానంద్ విజయ్ .అగర్వాల్, రమేష్ శర్మ, బజరంగ్ లాల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో అధ్వాన్నంగా రోడ్లు వాహనదారులు ఇక్కట్లు





## చెరువు కాదది రోడ్డు

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 28 పట్టణంలోని సిద్ది వినాయక నగర్ బ్రూక్లిన్ స్కూలుకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. ప్రతిరోజూ పాదచారులు, బస్సులు, ఆటోలు, కార్లు, టూ వీలర్లు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. గుంతల కారణంగా వాహనాలు పక్కనే ఉన్న మురికి కాలువలో పడి ధ్వంసమవుతున్నాయి. ప్రమాదాల కారణంగా ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. మున్సిపల్ అధికారుల అసమర్థత, నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాణాపాయంగా మారిన మొగిలిపేట రోడ్లు పట్టించుకోని నాయకులు అధికారులు, రోడ్లు బాగు చేయించి ,మౌలిక సదుపాయాలు కల్పించిన వారికి మా ఓటు.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 28 ,మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం లోని మెట్ పల్లి నుండి ఖానాపూర్ పోయే బస్సులు నడిచే ప్రధాన రహదారి (రోడ్డు) మొగిలిపేట ఆరంభం నుండి ముగింపు వరకు గుంతలుగా ఏర్పడి జనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది రోడ్డుకు ఇరువైపులా ,ఏవైపుల కూడా మురికి కాల్వలు (గటేర్లు) నిర్మింపబడలేదు .అదిఅప్పటి నాయకుల నిర్లక్ష్యం. అధికారులతో చర్చలు జరిపి కొలతలు కూడా తీశారని వినికిడి,మరి మురికికాల్వల నిర్మాణం ఎందుకు ఆగిపోయిందో ఇప్పటికీ ప్రశ్నార్థకమే వర్షం పడిందంటే ప్రతి చినుకుచుక్క రోడ్డుమీద నిలవడం వల్ల మరింత చెడిపోయి , వాహనాలు నాట్యం చేస్తూ వెళ్తున్నాయి సంవత్సరం క్రితం రోడ్డు మరమ్మతులు జరిగాయి .కానీ ఆ మరమ్మత్తు ల్లో కూడా నాణ్యత లోపించడం,పర్యవసనంగా రోడ్డు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లా తయారవడం నాయకుల పనితనానికి అద్దం పడుతుందని ప్రజలు భావిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే ఇంతా హెల్మెట్ లేకపోతే ఇంతా,నంబర్ ప్లేట్ లేకపోతే ఇంత ఇన్సూరెన్స్ లేకపోతే ఇంతా అని ప్రజల దగ్గర ఫైన్ ల రూపంలో వసూలు చేస్తున్న ప్రభుత్వం రోడ్లు బాగాలేకపోతే ఏం చేయాలని ప్రజలు అడుగుతున్నారు ఎవరైనా ఏదైనా అడిగితే ప్రభుత్వానికి ప్రతినిధులైన స్థానిక నాయకులు వాగ్వివాదానికి దిగుతున్నారని , లేకపోతే ఫోన్ లో చర్చలు పెడతారని ప్రజలు అనుకుంటున్నారు.మండలం లో మేజర్ గ్రామం పన్నులు కట్టడంలో ముందంజ, చదువు ,ఆట,పాటల్లో ముందంజలో ఉన్న మొగిలిపేట, ప్రభుత్వం నుండి పనులు చేయించుకోవడంలో కాస్త వెనుకబడి ఉ ందన్నది ఎవరు ఒప్పుకో లేని నిజం . దీనికి కారణం నాయకత్వ లోపమా ,ప్రజలు చేసుకొన్న శాపమా అని ప్రజలు అడుగుతున్నారు ..కొందరైతే గత ప్రభుత్వం ఏమి చేసిందని అడుగుతున్న నాయకులు అది గడిచిన అధ్యాయం మరిచిపోతున్నారు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో తమ సమస్యలను పరిష్కరించడంలో ముందున్న నాయకులను ఆదరిస్తామని భావిస్తున్నారు .సంక్షేమ పథకాలతో అభివృద్ధి జరగదని పథకాలకు దీటుగా పనులు జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. వర్షం పడితే చెరువును తలపిస్తున్న రోడ్లను సత్వరమే నాయకులు ,సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు బాగుచేయించి ప్రజల్ని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు

# అమ్మవారి కీ బోనాల ఉత్సవం





ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ సెప్టెంబర్ 28 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో అదివారం భక్తులకు అమ్మవారు మహచెండి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు ,భక్తులు అమ్మవారికి వివిధ రకాల అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు కప్పగంటి మహేష్ శర్మ నిర్వహించారు. పంచహరతులు , నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు. మండపంలో మహిళలు,భవాని దిక్ష స్వాములు అమ్మవారి కీ మహిళలు పెద్ద సంఖ్యలో భోనాలు సమర్పించారు. అమ్మవారి మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహాదారు రెడ్డవేన అజయ్ కుమార్,కార్యనిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు,భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ న్యూస్ తలమడుగు మండలం ఉండం గ్రామంలోని ఆయుష గార్డెన్ లో జరిగిన మావల ఎంపిడివో శ్రీ ఆకుల భూమయ్య పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కలిసి హాజరై వారికి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డిఈ సందర్బంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భూమయ్య ఏంతో సౌమ్యులుగా ఉంటూ విధి నిర్వహణలో ఏంతో బాధ్యతా యితంగా పనిచేయడం జరిగిందన్నారు. ఎక్కడ పనిచేసిన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడడంతో పాటు గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన వారి సేవలు ఏంతో గొప్పవని గుర్తు చేసారు. శ్రీకాంత్ వెంట మావల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజి CO- ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, రెండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండలం సర్పంచ్ రిజర్వేషన్స్ ఖరారు?

## పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం 285 క్లాస్( ఏ) అమలు అవునా?? ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా ఎలక్షన్ల ఉత్కంఠకు తెర పడ్డట్లేనా??




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 28 ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న ఎలక్షన్స్ ఉత్కంఠకు తెర తీస్తూ ఎలక్షన్ కమిషన్ రిజర్వేషన్లు ఖరారు చేసింది ఇక్కడ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం 285 క్లాస్ (ఏ) రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా సవరణ జరిగి ,అది గవర్నర్ ఆమోదం పొందితే యధా ప్రకారం జరుగును గవర్నర్ ఇప్పటికైతే సంతకం పెట్టలేదు ఏమవుతుందో వేచి చూడాలి, ప్రస్తుతం ఇబ్రహీంపట్నం మండలంలో వివిధ గ్రామాల గ్రామ పంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి

1. అమ్మక్కపేట (జనరల్)
2. డబ్బ (బీసీ – మహిళ)
3. వర్షకొండ (జనరల్)
4. కోమటి కొండాపూర్ (జనరల్ మహిళ)
5. ఇబ్రహీంపట్నం (బీసీ జనరల్)
6. కేశాపూర్ (బీసీ మహిళ)
7. కోజన్ కొత్తూరు (బీసీ మహిళ)
8. భర్తీపూర్ (జనరల్ మహిళ)
9. ఎర్దండి (బీసీ జనరల్)
10. తిమ్మాపూర్ (బీసీ జనరల్)
11. గోధూర్ (బీసీ జనరల్)
12. యామాపూర్ (జనరల్)
13. వేములకుర్తి (ఎస్సి జనరల్)
14. ఎర్రాపూర్ (ఎస్సి – మహిళ)
15. ఫకీర్ కొండాపూర్ (ఎస్టీ మహిళ)
16. తిమ్మాపూర్ తండా (ఎస్టీ మహిళ)
17. మూలరాంపూర్ (జనరల్ మహిళ).

సోషల్ మీడియాలలో చక్కర్లు కొడుతున్నాయి

# ఉద్యోగాల పేరిట మోసం చేసిన వ్యక్తిపై పిడి ఆక్ట్ నమోదు

## ఈరోజు చంచల్గూడా జైలుకు తరలింపు. నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసిన వ్యక్తి పై ఇదివరకే 25 కేసులు నమోదు. ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నిందితుడి వివరాలు జవాడే కృష్ణ తండ్రి పేరు శేషారావు ,40 సంవత్సరాలు బీసీ బేల్దార్, నివాసం శంకర్గూడ గ్రామం , ఇంద్రవెల్లి మండలం, నిందితుడు ఎలాంటి అనుమతులు లేకుండా ఎస్ కే డిజిటల్ మైక్రో ఫైనాన్స్ ఆఫీసులు అదిలాబాద్ మరియు ఉట్నూర్ నందు తెరిచి అందులో ఉద్యోగాలు ఇస్తానని సుమారుగా 300 పైగా నిరుద్యోగులు ఒక్కొక్కరి నుండి 20,000/ – మరియు ఇతర ఉద్యోగాల పేరిట కూడా డబ్బులు వసూలు చేసుకుని, వారికి ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేయగా, అతనిపై ఆదిలాబాద్ మరియు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలలో 25 కేసులు నమోదు అయినవి. ఇతనిపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గారు పిడి యాక్ట్ ఉత్తర్వులు జారీ చేయగా, అతనికి పీడీ యాక్ట్ ఉత్తర్వులు అందించి, అతనిని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగినది. ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు..



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వీరమల్లుతో అందాల భామ.. అంతా సిద్ధం..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. సినిమాలో ఇప్పటికే నిధి అగర్వాల్ జాక్వెలిన్ లాంటి అందాల భామలు నటిస్తుండగా మరో అందాల భామ నోరా ఫతేహి కూడా భాగం అవుతుందని తెలుస్తుంది. బాహుబలి సినిమాలో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఓ పక్క బాలీవుడ్ సినిమాలతో బిజీ బిజీగా ఉంటుంది. అయితే సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి ఏ చిన్న ఛాన్స్ వచ్చినా సరే కాదనకుండా చేస్తుంది అమ్మడు. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా లో కూడా నోరా ఫతేహి రిజిస్టర్ అయ్యే రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. ఈ నెల చివరన మొదలయ్యే షెడ్యూల్ లో నోరా పాల్గొంటుందని తెలుస్తుంది. ఆమెతో కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తుంది. వీరమల్లు సినిమాలో తన పాత్రతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని అలరించనుంది నోరా ఫతేహి. వచ్చిన ప్రతి ఛాన్స్ వదలకుండా చేస్తూ వస్తుంది నోరా. అందాల భామ బాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో అలరిస్తుంది. తెలుగులో కూడా అలాంటి ఛాన్స్ లే వస్తుండటంతో ఇక్కడ కూడా తన టాలెంట్ చూపిస్తుంది. ఇక వీరమల్లు లాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ లో నటించడం ఆమె కెరీర్ గ్రోత్ కి హెల్ప్ చేస్తుందని చెప్పొచ్చు. హరి హర వీరమల్లు సినిమా క్రిష్ ఎంతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. సినిమాలో ఫ్యాన్స్ అంతా సరికొత్త పవన్ కళ్యాణ్ ని చూస్తారని తెలుస్తుంది. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా జాగ్రత్త వహిస్తున్నారని తెలుస్తుంది. కొన్నాళ్లుగా షూటింగ్ వాయిదా పడుతుండగా ఈసారి పవన్ సినిమా పూర్తి చేసేందుకు పూర్తి డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్న ఈ సినిమా పవర్ స్టార్ ఫ్యాన్స్ అందరిని మెప్పించేలా చేస్తుందని అంటున్నారు. ఈ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ కి కుదరకపోతే దసరాకి వాయిదా వేసే ఛాన్స్ ఉందని టాక్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com